మీడియా సంస్థ ప్రతినిధి మూర్తికి వారెంట్

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఓ మీడియా సంస్థ ప్రతినిధి డీహెచ్.వీఎస్ఎస్ఎన్.మూర్తికి వారెంట్ జారీ చేస్తూ నాంపల్లిలోని 17వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ భారతి ఉత్తర్వులు జారీ చేశారు. 2019లో జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో సెక్షన్లు 509, 504 కింద నమోదైన కేసులో కోర్టు విచారణ చేపట్టింది. తనపై రెచ్చగొట్టే విధంగా కించ పరిచే పదజాలాన్ని వాడినట్టు ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి వారికి 41-ఏ నోటీసులు జారీ చేశారు. అయినా నిందితులు మూర్తి, ఎస్.రాణి కోర్టుకు గైర్హాజరయ్యారు. దీంతో మూర్తిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేసును ఈనెల 25కు వాయిదా వేసింది. ఆ తేదీ లోపు నిందితుడు కోర్టు ఎదుట హాజరై రీకాల్ పిటిషన్ దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో పోలీసులు వారెంట్ ఎగ్జిక్యూషన్ (అరెస్టు) చేసే అవకాశం ఉంటుంది.

మల్లేపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న నాంపల్లి ఎమ్మెల్యే

మెహిదీపట్నం : ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను చేపడుతున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మ ద్ మాజీద్ హుస్సేన్ అన్నారు.శనివారం మల్లేపల్లిలో ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ,ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్‌ఖాన్‌తో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకునారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శనివారం లంగర్‌హౌస్‌లో ఉన్న ఎస్సీ విద్యార్థుల హాస్టల్‌ను ఎమ్మెల్యే ఎంఐఎం కార్పొరేటర్ వజీ ఉజ్జమాసిద్ధికీతో కలిసి సమస్యలు తెలుసుకున్నారు.- మెహిదీపట్నం

భక్తి శ్రద్ధలతో..నవరాత్రులు

వినాయక మండపాల వద్ద జోరుగా అన్నదానాలు -గణేషులను దర్శించుకున్న ప్రముఖులు

కాచిగూడ: బర్కత్‌పుర వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్,అసోసియేషన్ ప్రతినిధులు

అంబర్‌పేట/చిక్కడపల్లి/కాచిగూడ/, సెప్టెంబర్ 14 : గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట నియోజకవర్గంలో వైభవంగా కొనసాగుతున్నాయి. డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద శనివారం జోరుగా అన్నదానాలు చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, వై.అమృత, కన్నె ఉమారమేష్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియక్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్ తదితరులు పలు వినాయక మండపాలను దర్శించుకొని పూజలు చేశారు.

శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో:

చిక్కడపల్లి: నగరంలో ప్రసిద్ధి గాంచిన ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో స్వామి వారి నవరాత్రి మహోత్సవం సందర్భంగా స్వామి వారు స్వర్ణభరణ అలంకరణలో దర్శనమిచ్చారు. ఈవో పాశం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు కాలనీ పార్క్‌లో..

కాచిగూడ: బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ పార్క్‌లో ప్రతిష్ఠించిన వినాయకునికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాచిగూడ వైశ్యహాస్టల్‌లో వినాయక పూజలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మల్లికార్జున్, ఉప్పల రాజేశ్వర్,విద్యార్థులు పాల్గొన్నారు.
గోల్నాక కార్మాన్‌లైన్‌లోని శ్రీ సాయి రెసిడెన్సీలో వినాయకునికి కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు, ఎస్సైలు నరేశ్,సురేశ్‌కుమార్,రెసిడెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.నింబోలిఅడ్డాలో గోల్నాక మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ , రమేశ్‌యాదవ్, పట్లూరి సతీశ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



చిక్కడపల్లి: జవహనగర్ కమ్యూనిటీ హాల్‌లో స్వామిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే ముఠాగోపాల్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

మెహిదిపట్నం: లంగర్‌హౌస్ గొల్లబస్తీ హనుమాన్ ఆలయంలో ..బీజేపీ నాయకులు నాగేంద్రప్రకాష్ రెడ్డి తదితరులు

కాచిగూడ: వినాయక పూజలో పాల్గొన్న కాచిగూడ డివిజన్ ఏసీపీ వి.రఘు,ఎస్సైలు నరేశ్, సురేశ్‌కుమార్,శ్రీసాయి రెసిడెన్సీ ప్రతినిధులు

అబిడ్స్: గౌలిగూడలో జరిగిన వినాయక పూజలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్ తివారి(పండిత్‌జీ) తదితరులు

అంబర్‌పేట: భరత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, తదితరులు

ఛే నంబర్ రామాలయం గల్లీలో వినాయకుడి వద్ద భరతనాట్యం చేస్తున్న చిన్నారులు

అబిడ్స్: హిందీనగర్‌లో నెలకొల్పిన వినాయకుడికి పూజలు నిర్వహించిన అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి విజయ్‌కుమార్, హైదరాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ టి సతీష్



గోల్నాకలో వినాయకుడికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి

మెహిదిపట్నం: గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం పూజలలో పాల్గొన్న ముస్లిం నాయకులు తదితరులు

అబిడ్స్: మాలకుంటలోని వినాయక మండపంలో పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ వైర్మన్ మెట్టు సాయికుమార్‌ను సత్కరించారు.

కాచిగూడ: నింబోలిఅడ్డా అన్నదానంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేశ్,పట్లూరి సతీశ్,తదితరులు

సుల్తాన్‌బజార్‌లో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. - అబిడ్స్

అబిడ్స్: రహీంపురా ఎస్ఎస్‌కే సమాజ్ వద్ద నెలకొల్పిన వినాయక ప్రతిమకు నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎస్ఎస్‌కే సమాజ్ ప్రతినిధి నగరి లక్ష్మీనారాయణ్, హెచ్ కుమార్, తులసి, గణపతి పవార్ తదితరులు

చిక్కడపల్లి: భక్తులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

మార్గనిర్దేశకులు గురువులు



కట్టెల సుభాష్‌ను సన్మానిస్తున్న మాతా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

అంబర్‌పేట, సెప్టెంబర్ 14 : ఉత్తమ సమాజ మార్గనిర్దేశకులు గురువులేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. సమాజంలో గురువులది ఎప్పటికీ గొప్ప స్థానమేనన్నారు. నల్లకుంట మాతా వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నల్లకుంటలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. దీనికి హాజరైన సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చారి, క్లబ్ అధ్యక్షుడు వై.మురళీధరుడు ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పలువురు ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మల్లేపల్లి ఐటీఐ విశ్రాంత ప్రధానోపాధ్యాయడు కట్టెల సుభాష్‌పటేల్ కు ప్రశాంసా పత్రం, పూలమొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రవణ్ బొమ్మిడి, నీల శ్రీధర్, సురేష్ మారం, ఎం.భూపతి నాథ్, సీహెచ్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

తనికెళ్ళ భరణికి అక్కినేని-వంశీ జాతీయ పురస్కారం

వంశీ ఆర్ట్ థియేటర్స్ 53 వార్షికోత్సవం సందర్భంగా శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వంశీ కథలు గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ సినీ నటుడు తనికెళ్ళ భరణికి అక్కినేని-భానుమతి- వంశీ జాతీయ పుస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సారిపల్లి కొండల్‌రావు, బూరగుపల్లి వ్యాసకృష్ణ, బూరుగుపల్లి రాధ, వోలేటి పార్వతీశం, సత్యమూర్తి, రేలంగి నరసింహారావు, పొత్తూరి సుబ్బారావు, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు, సుజారమణ పాల్గొన్నారు. - చిక్కడపల్లి

హరివిల్లు సంపుటి ఆవిష్కరణ

కళ్యాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ రచయిత నోరి రఘురామమూర్తి రచించిన హరివిల్లు సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత కంఠంనేని రవిశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని సంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎస్ఎస్ శ్రీనివాస్, డాక్టర్ విజయలక్ష్మి, వీడీ రాజగోపాల్, వాసిరెడ్డి మల్లీశ్వరి, విద్యాధర్, బిక్కి కృష్ణ, రాధాకుసుమ, నోరి రఘురామమూర్తి, వెంకట కళ్యాణి, సాయికుమార్, సీతామహాలక్ష్మి, వెంకట హేమకళ్యాణి తదితరులు పాల్గొన్నారు. - చిక్కడపల్లి

భారతీయ నృత్య కళల్లో కూచిపూడి ఒకటి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 14: చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి పట్ల మమకారంతో భారతీయ నృత్య కళల్లో ఒకటైన కూచిపూడి నృత్యాన్ని అభ్యసించడం మంచి విషయం అని, గురువు చూపించే మార్గంలో ముందుకు సాగినప్పుడే ఉన్నతంగా ఎదగవచ్చునని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శనివారం రవీంద్రభారతిలో దీపాంజలి స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ కూచిపూడి ఆధ్వర్యంలో ప్రముఖ నాట్యగురువు పూర్వ సంగీత నాటక అకాడమీ చైర్మన్ దీపికారెడ్డి శిష్యురాలు మహిక పొట్లూరి కూచిపూడిలో అరంగేట్రం చేశారు. ఆమె సంప్రదాయంలో చక్కటి నృత్యాంశాలను ప్రదర్శించారు.

21న కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

చిక్కడపల్లి: డాక్టర్ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఈ నెల 21న ట్యాంక్‌బండ్‌పై గల జలదృశ్యం వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ తెలిపారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య ప్రతినిధులు సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ఊర్మిళ, పద్మావతి, స్వప్న, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు దానకర్ణాచారి, లక్ష్మ ణ్, రాజు ముదిరాజ్, అనిల్ పాల్గొన్నారు.

షోయబుల్లాఖాన్‌కు నివాళి: షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని కాచిగూడ లింగంపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసి, ప్రెస్ అకాడమీకి షోయబుల్లాఖాన్ పేరు పెట్టాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఈటి నరసింహ డిమాండ్ చేశారు. అనంతర ఆయన చిత్ర పటానికి పూలమల వేసి నివాళులర్పించారు. -కాచిగూడ

బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

అభివాదం చేస్తున్న లక్ష్మణ్, జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు

చిక్కడపల్లి, సెప్టెంబర్ 14: బీసీలు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర 2వ మహాసభలు జరిగాయి. ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన అగ్రకుల పార్టీలు బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. బహుజనులకు స్వయంపాలన,రాజకీయ సాధికారత దక్కాలంటే బీసీలంతా రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నేషనల్ పొలిటిలక్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వి.జే.ఆర్ నారగోని, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

108 దీపాలతో.. శివలింగం

వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నల్లకుంట డివిజన్ గోల్నాక కార్మాన్‌లైన్‌లోని శ్రీ సాయి రెసిడెన్సీ మహిళలు 108 దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యావతి, లత,చందనశర్మ, పి.రమాదేవి, అన్నపూర్ణ, లలిత,ఝాన్సీ,రాధ, స్వాతి,ముత్తోజు ప్రియాంక,భారతి పాల్గొన్నారు. - కాచిగూడ,సెప్టెంబర్ 14

నేటి నుంచి వ్యాసరచన పోటీలకు దరఖాస్తులు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముస్లింలు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 14: మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు షాహి మజీదు ఇమామ్ డాక్టర్ హ ఫీజ్ అహసన్ బిన్ మహ్మద్ అల్ హమూమి పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15నుంచి 30 వరకు తమ దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఉర్దూ,ఇంగ్లిష్ భాషల్లో నిర్వహించే ఈ వ్యాస రచన పోటీలలో పాల్గొన దలచిన వారికి పుస్తకాలను అందజేస్తామని ఆయన వివరించారు.ప్రథమ విజేతకు ల్యాప్‌టాప్,ద్వితీయ విజేతకు ట్యాబ్‌లెట్,తృతీయ విజేతకు రూ.6 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం 9032191696,9014430815,8179354764 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో మానూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ముస్తఫా అలీ సర్వరీ,అసిస్టెంట్ ప్రొఫెసర్ హఫీజ్ అబ్దుల్ అలీమ్,అల్ జామిఅత్ ఫారూఖియా అధ్యక్షులు మౌలానా మజహర్ హుస్సేన్ అనస్ ఫారూఖీ తదితరులు పాల్గొన్నారు.

రూ.34వేలకు లడ్డూ కైవసం

వారం రోజులుగా భక్తుల పూజలు అందుకున్న ఆసీఫ్‌నగర్ దత్తాత్రేయ కాలనీ మంజు డైమండ్ ప్యాలెస్ అపార్ట్‌మెంట్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడు శనివారం హుస్సేన్‌సాగర్‌కు నిమజ్జనానికి తరలివెళ్లారు. అంతకుముందు నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంపాటలో అరిగెల లక్ష్మణ్‌రావు దంపతులు రూ.34వేలకు దక్కించుకున్నారు. -తెలుగు యూనివర్సిటీ

వృద్ధురాలు అదృశ్యం

తారదేవి (ఫైల్)

కాచిగూడ,సెప్టెంబర్ 14: వృద్ధురాలు అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం కాచిగూడ వైశ్య హాస్టల్ సమీపంలో ఉంటున్న హీరాలాల్ భార్య తారాదేవి(55) శుక్రవారం ఇంట్లోంచి వెళ్లి ఇప్పటికీ తిరిగి రాకపోవడంతో కలత చెందిన ఆమె సంబంధికులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

కాచిగూడ,సెప్టెంబర్ 14: విద్యార్థులు విద్యతో పాటు వివిధ క్రీడలలో రాణించాలని కాచిగూడ ప్రభుత్వ జూనియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవి అన్నారు. కబడ్డి పోటీల్లో చిక్కడపల్లి అంబేద్కర్ కళాశాల విద్యార్థులపై కాచిగూడ ప్రభుత్వ జూనియన్ కళాశాల విద్యార్థులు శనివారం విజయం సాధించారు.అనంతరం డాక్టర్ చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే అద్భుత విజయాలు సాధిస్తారన్నారు. ఈ కార్యకమంలో వడ్డెన్న, చెన్నయ్య, జక్కయ్య, డాక్టర్ బాలరాజు, డాక్టర్ ఉమారావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, గీతాబాయి,రామ్మోహన్,అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చిరంజీవి, లక్ష్మయ్య,తదితరులు

చిక్కడపల్లి: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ,ఎం.ఎన్.శ్రీనివాస్ రావులు

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో..

కామ్‌గార్‌నగర్‌లో ..

గుడిమల్కాపూర్ గణేష్ మండపంలో

వైశ్యహాస్టల్‌లో లంబోదరుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మల్లికార్జున్ తదితరులు